MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY

# క్రైమ్ మిర్రర్ ®

Voice of Anti Corruption

తెలంగాణ జిల్లాలు

శనివారం 11-04-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

## మోయలేని ఫీజుల భారం,ఆగని ప్రైవేటు దోపిడీ,

# చోద్యం చూస్తున్న ప్రభుత్వం

- పేదలకు అందని ద్రాక్షగా మారుతున్న విద్య
- స్కూల్స్ నుంచి కాలేజీల వరకుభారీగా పెరిగిన ఫీజులు
- పిల్లలకు చదువు అందించలేని పరిస్థితుల్లో పేద కుటుంబాలు
- ప్రైవేటు పాఠశాలలు, కాలేజీలపై నియంత్రణ ఏదీ?
- చదువుకు దూరమవుతున్న పేద విద్యార్థులు
- ఫీజుల నియంత్రణకు కమిటీలు ఏర్పాటు ఏదీ?
- అమలుకు నోచుకోని చట్టాలు పేద విద్యార్థులకు విద్య అందేది ఏలా?

8లో



## ఆడజన్మే నేరమా? నాగరిక సమాజంలో నరరూప రాక్షసుల!

- కన్నవారే కాలయములైతేడ ఆడబిడ్డ ఆక్రందన వినేది ఎవరు?
- గర్భంలో గండండ గడప దాటితే భయండ ఇదేనా ఆధునిక మానవుడి వికృత రూపం?



8లో

## ఖమ్మం జిల్లా కమ్యూనిస్ట్ దిగ్గజం కామ్రేడ్ రజబ్ అలీ స్ఫూర్తితో బలమైన ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలి

- సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం.హేమంతరావు పిలుపు.
- నీతి నిజాయితీకి నిరాడంబర జీవితానికి నిలువెత్తు నిదర్శనం రజబ్ అలీ ఆశయాలకు పునరంకితం అవుతూ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలి.
- సీపీఐ జిల్లా కార్యదర్శి దండి.సురేష్ పిలుపు.
- పాపటలపల్లి,చిమ్మపూడి గ్రామాలలో జరిగిన రజబ్ అలీ 30వ వర్ధంతి సభలో పిలుపు.
- మండలంలో వ్యాప్తంగా ఘనంగా జరిగిన సీపీఐ పార్టీ జిల్లా నిర్మాతల్లో ప్రముఖులు కామ్రేడ్ రజబ్ అలీ గారి 30వ వర్ధంతి వేడుకలు.

4లో

# శివారు ప్రాంతాలే టార్గెట్



సిటీలోనే కాదు.. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పొలాల్లో ఉండే మహిళల మెడలో నుంచి స్నాచర్లు బంగారు గొలుసు లాకెళ్లుతున్నారు. హైదరాబాద్ చుట్టూ పక్కల చాలా వరకు గ్రామీణ ప్రాంతాలున్నాయి. ఇండ్లకు, పొలాలకు మధ్య దూరం ఉండడంతో మహిళలు నడుచుకుంటూ వెళుతుంటారు. పొలాల వద్ద ఎవరి పనుల్లో వారు నిమగ్నమై ఉంటారు. దుండగులు ఆయా ప్రాంతాల్లో తిరుగుతూ అదును చూసి ఒంటరి మహిళల మెడలో నుంచి బంగారు గొలుసులను ఎత్తుకెళుతున్నారు. గురువారం ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ షాద్‌నగర్ పరిధిలో పొలంలో కూర్చొని ఉన్న వీరమ్మ అనే మహిళ మెడలో నుంచి మధ్యాహ్నం సమయంలో బైక్‌పై వచ్చిన దుండుగులు నాలుగు తులాల బంగారు పుస్తెల తాడునే లాక్కొని పరారయ్యారు. ఏడాది క్రితం కేశంపేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో పొలం నుంచి ఇంటికి వెళ్తున్న ఓ వృద్ధురాలి మెడలో నుంచి స్నాచర్లు బంగారు గొలుసును ఎత్తుకెళ్లారు. దీంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. నగరంతో పాటు సిటీ బయట వివిధ రాష్ట్రాలకు చెందిన వారు జీవనోపాధి కోసం వచ్చి ఆవాసాలు ఏర్పాటు చేసుకున్నారు. ఇండస్ట్రీస్‌తో పాటు వ్యవసాయ పనుల్లోను ఆయా రాష్ట్రాలకు చెందిన వారు పాల్గొంటున్నారు. దీనిని ఆసరాగా చేసుకుంటూ అంతర్రాష్ట్ర చైన్ స్నాచర్ల ముఠాలు మహిళలను టార్గెట్ చేస్తున్నారు. ఒక్కో పోలీస్‌స్టేషన్ పరిధిలో ఒకటి రెండు పెట్రోలింగ్ వాహనాలు, బ్లూకోల్ట్స్ వాహనాలు మాత్రమే ఉంటాయి. ఉదయం, సాయంత్రం పెట్రోలింగ్ వాహనాలు రౌండ్ కొట్టాయంటూ అదే ఎక్కువ అయిపోయిందనే భావనలో ఉంటారు. విజిబుల్ పోలీసింగ్‌తోనే స్నాచర్ల ఆటకట్టియవచ్చని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికే గ్రామానికో పోలీసు అధికారి బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అనుమానితులు ఎవరైనా ఉంటే వెంటనే సమాచారం ఇవ్వాలంటూ అందరిలో అవగాహన కల్పించాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని స్థానికులు చెబుతున్నారు.

# మోయలేని ఫీజుల భారం,ఆగని ప్రైవేటు దోపిడీ, చోద్యం చూస్తున్న ప్రభుత్వం

**ఆత్మకూరు(ఎం)క్రైమ్ మిర్రర్, ఏప్రిల్ 10:** విద్య పేదలకు అందని ద్రాక్షగా మారుతోంది. ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ విద్యా రంగంలో పెద్ద మార్పులు కనిపించడం లేదు. స్కూల్ నుండి కాలేజీ వరకు ఫీజులు భారీగా పెరగడంతో పేద కుటుంబాలు తమ పిల్లలకు చదువు అందించలేని పరిస్థితి ఏర్పడింది. ప్రైవేట్ పాఠశాలలు, కాలేజీలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ వాటిపై సరైన నియంత్రణ లేదు. చిన్న తరగతులకే లక్షల రూపాయల ఫీజులు ఉండగా, ఇంజనీరింగ్ వంటి ఉన్నత విద్యకు సంవత్సరానికి లక్షల్లో ఖర్చవుతోంది. దీంతో పేద విద్యార్థులు చదువు నుంచి దూరమవుతున్నారు. ఫీజులు తగ్గించాలని తల్లిదండ్రులు నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. గతంలో కమిటీలు ఏర్పాటు చేసి ఫీజులు నియంత్రిస్తామని చెప్పినా, అమలు పూర్తిగా జరగలేదు. తాజాగా కూడా ప్రభుత్వం ఫీజుల నియంత్రణపై హామీలు ఇచ్చినా ఇంకా స్పష్టమైన చర్యలు తీసుకోలేదు. కొత్త విద్యా సంవత్సరం దగ్గరపడుతున్నప్పటికీ ఫీజుల సమస్య అలాగే కొనసాగుతోంది. పేదలకు అందుబాటులో ఉండేలా విద్యను తక్కువ ఖర్చుతో లేదా ఉచితంగా అందించాల్సిన అవసరం ఉంది. ఇందుకు సంబందించి



చట్టాలు ఉన్నా, అమలుకు నోచుకోవడం లేదు. విద్య అందితే ఒక కుటుంబం మాత్రమే కాదు, ఒక తరం మారుతుంది. అందుకే ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకుని పేద విద్యార్థులకు విద్య అందేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.




# మహిళా అభివృద్ధి-సాధికారతపై సర్వేపల్లిలో అవగాహన కార్యక్రమం

**ఆత్మకూరు(ఎం)క్రైమ్ మిర్రర్, ఏప్రిల్ 10:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం సర్వేపల్లి గ్రామం శుక్రవారం రోజు మహిళా భవనంలో బోస్కో సేవ కేంద్రం మరియు వేల్డ్ సౌజన్యంతో నీడ్స్ మంచి పరిసరాల విద్యా అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.మహిళా అభివృద్ధి–సాధికారతపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన సందర్భంగా నీడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం మాట్లాడుతూ మహిళా సాధికారత అంటే స్త్రీలు తమ జీవిత నిర్ణయాలను తామే తీసుకునేలా విద్య ఆర్థిక స్వాతంత్ర్యత సామాజిక సమానత్వం చట్టపరమైన హక్కుల ద్వారా బలోపేతం స్త్రీలు కేవలం ఇంటికే పరిమితం కాకుండా తాను స్వశక్తిపై విశ్వాసంతో ఆర్థిక రంగాలలో నిర్ణయాధికారం పొందడమే మహిళాభివృద్ధి మహిళా సాధికారత అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కోఆర్డినేటర్ ఏ శిరీష,వీబీకే ఎ లావణ్య,భారతమ్మ, కవిత, కె చంద్రకళ,డి పద్మ, సత్తమ్మ, మనమ్మ, పెద్ద లక్ష్మి, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపిడిఓ రాములు నాయక్

**ఆత్మకూరు(ఎం)క్రైమ్ మిర్రర్, ఏప్రిల్ 10:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పారుపల్లి గ్రామం శుక్రవారం రోజు మండలాభివృద్ధిఅధికారి జె రాములు నాయక్ ఉపాధి హామీ పనులు జరుగుతున్న పని ప్రదేశానికి వెళ్లి పనులను పరిశీలించారు. అనంతరం కూలీలతో మాట్లాడుతూ వేసవికాలం ఎండలు ఎక్కువగా ఉంటున్నందున ఉదయం పూటనే వచ్చి పనులు పూర్తిచేసుకోవాలనీ అన్నారు. వడదెబ్బకు గురికాకుండా ఉండాలని సూచించారు. పలు అంశాలపై చర్చించి పలు సలహాలు సూచనలు చేశారు.వీరివెంటా ఉపాధి హామీ ఏపీఓ రమేష్, పంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.



# మర్రిగూడలో ఆగని వరుస దొంగతనాలు.

ఆందోళనలో స్థానిక ప్రజలు





మర్రిగూడ(క్రైమ్ మిర్రర్): మర్రిగూడ మండల కేంద్రంతో పాటు శివారు గ్రామాల్లో, వరుస చోరీలు కలకలం రేపుతున్నాయి. గత కొద్ది రోజులుగా ఆగంతకులు బరితెగించి, ఇళ్ల తాళాలు పగలగొట్టడమే కాకుండా, ఇంటి ముందు పార్క్ చేసిన ద్విచక్ర వాహనాలను సైతం మాయం చేస్తున్నారు. ప్రధానంగా రాత్రి సమయాల్లోనే ఈ ముఠాలు స్వైరవిహారం చేస్తుండటంతో, స్థానికులు కంటిమీద కునుకు లేకుండా గడుపుతున్నారు. ఖానాపూర్ నుంచి బంధువుల ఇంటికి వచ్చిన ఒక వ్యక్తి వాహనం దొంగతనానికి గురికాగా, రాజపేట తండాలో శ్రీకాంత్ అనే వ్యక్తికి చెందిన బైక్ కూడా మాయమైంది. ఇదే కాకుండా శివన్నగూడెంలో ఇంటికి తాళం వేసి పక్కనే ఉన్న తల్లిగారి ఇంటికి వెళ్లి నిద్రించిన, మేకల నవిత అనే మహిళ ఇంట్లో చొరబడిన దొంగలు, 62 వేల రూపాయల నగదును దోచుకెళ్లారు. ఇదే గ్రామానికి చెందిన రవి అనే వ్యక్తి వాహనాన్ని కూడా అపహరించడంతో పాటు, తమను ఎక్కడ గుర్తుపడతారో అన్న భయంతో, దొంగలు గ్రామంలోని సోలార్ సీసీ కెమెరాలను ధ్వంసం చేయడం వారి తెగింపుకు నిదర్శనంగా నిలుస్తోంది. మండలవ్యాప్తంగా రక్షణ కవచాలుగా ఉండాల్సిన సీసీ కెమెరాలు, చాలా చోట్ల మరమ్మతులకు గురై పని చేయకపోవడంతో దొంగలకు మరింత కలిసి వస్తోంది. వీటి నిర్వహణను గాలికి వదిలేయడం వల్లే, నేరస్థులు సులభంగా తప్పించుకుంటున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో నార్కట్పల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ దూది రాజు స్పందిస్తూ.. నేరాల నియంత్రణకు పటిష్టమైన ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామానికి గ్రామ పోలీసులను కేటాయించి నిఘా వ్యవస్థను పటిష్టం చేస్తామని, రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను మరింత ముమ్మరం చేస్తామని హామీ ఇచ్చారు. దెబ్బతిన్న సీసీ కెమెరాలను వెంటనే బాగు చేయించి, మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు తీసుకుంటామని ఆయన వెల్లడించారు. ప్రభుత్వం పోలీసులు తక్షణమే స్పందించి ఈ దొంగతనాలకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

# గ్రామ గ్రామాన ఎస్సీ జాబితాపై అవగాహన కల్పిస్తున్న రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక

రేవంత్ సర్కార్ రజకుల సంక్షేమం కోసం పాటుపడాలి ఉ కేతూరి శివన్న

చంద్రస్పల్లి గ్రామ అధ్యక్షులుగా సి.అంజనేయులు నియామకం



మహబూబ్నగర్, ఏప్రిల్ 10(క్రైమ్ మిర్రర్): తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి ఏర్పడి 9 సం.లు కావస్తున్నా రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి తిరిగి ఎస్సీ రిజర్వేషన్ పై అవగాహన కల్పిస్తు దాని ఆవశ్యకతను వివరిస్తున్న రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక. మహబూబ్నగర్ జిల్లా కోయిల్ కొండ మండలం చంద్రస్పల్లి గ్రామంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా అధ్యక్షులు కేతూరి శివన్న అధ్యక్షతన శుక్రవారం ఏర్పాటు చేసిన గ్రామ నూతన కమిటీ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర నాయకులు కొంకటి లక్ష్మణ్ , జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ సతీష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సిహెచ్ రాజు హాజరయ్యారు.జిల్లా అధ్యక్షులు కేతూరి శివన్న మాట్లాడుతూ 2016 లో రేవంత్ రెడ్డి రజకుల సంక్షేమం కోసం అసెంబ్లీలో మాట్లాడారు కానీ నేడు ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వారు మాటను నిలబెట్టుకోవాలి కోరారు. చంద్రస్పల్లి గ్రామ నూతన కమిటీ ఎన్నికల్లో భాగంగా గ్రామ అధ్యక్షులు సి.అంజిలయ్య , ఉపాధ్యక్షులుగా రవీందర్, ప్రధాన కార్యదర్శిగా రామచంద్రయ్య, సంయుక్త కార్యదర్శిగా తిరుపతయ్య , కోశాధికారిగా వెంకట్ రాములు, కార్యవర్గ సభ్యులుగా వెంకటయ్య , శ్రీను , బాల్ కిష్టయ్య లను నియమిస్తూ నియామక పత్రాలు అందజేసిన రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, జిల్లా అధ్యక్షులు కేతూరి శివన్న. ఈసందర్భంగా నూతన సభ్యులు మాట్లాడుతూ మాపై నమ్మకంతో అప్పజెప్పిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తామని వారన్నారు.నూతన సభ్యులకు జిల్లా కమిటీ శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్మపూర్ సి.సతీష్ ఉద్యోగస్తుడు , మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న జగదీశ్వర్ గౌడ్..



శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ : టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ "ఎడ్యుకేట్ , ఎగిటెట్, ఆర్గనైజ్" అనే మంత్రం కేవలం మాటలు మాత్రమే కాకుండా, అది ఒక శక్తివంతమైన ఉద్యమం మరియు తరతరాలకు స్ఫూర్తినిచ్చే జీవన విధానం అని పేర్కొన్నారు.శుక్రవారం రోజు మియాపూర్ డివిజన్‌లోని మియాపూర్ బస్ డిపో వద్ద నిర్వహించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్య, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కేవలం ఒక నాయకుడు మాత్రమే కాకుండా, ఒక మహా విప్లవకారుడు, అణగారిన వర్గాల ఆశాకిరణం, సమానత్వానికి ప్రతీక అని అన్నారు. ఆయన ఆశయాలు, ఆలోచనలు నేటికీ సమాజానికి దిశానిర్దేశం చేస్తున్నాయని, ఆయన కలల భారతదేశాన్ని నిర్మించడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు.అదనంగా, అంబేద్కర్ జీవితం మనకు ఒక గొప్ప సందేశాన్ని ఇస్తుందని, ఎలాంటి కష్టాలు, అణచివేతలు ఎదురైనా సంకల్పం మరియు విద్యతో సమాజంలో మార్పు సాధ్యమని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో సామ్రాట్, కోటేశ్వరరావు, కావూరి ప్రసాద్, మన్నేపల్లి సాంబశివరావు, యలమంచి ఉదయ్ కిరణ్, కట్ల శేఖర్ రెడ్డి, తాండ్ర రాంచందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాకీర్, నరేందర్ ముదిరాజ్, రవికుమార్ గౌడ్, దివాకర్ రెడ్డి, నర్సింగ్ రావు, శామ్యూల్, కృష్ణ,వంశీ ,రాజేష్,చారి తదితరులు పాల్గొన్నారు.



# బోరు మోటార్ ప్రారంభించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

మునుగోడు క్రైమ్ మిర్రర్: మునుగోడు గ్రామపంచాయతీ పరిధిలోని లక్ష్మీదేవిగూడెంలో నీటి దాహార్తిని తీర్చడానికి వేయించిన బోరు మోటార్ ను శుక్రవారం రోజు సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్,లతో కలిసి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రారంభించారు..ఎండాకాలం నీటి సమస్య తలెత్తకుండా చూడాలని సూచించారు..మాజీ డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి,సెక్రటరీ రాజశేఖర్ రెడ్డి,ఉప సర్పంచ్ ఉప్పునూతల సుగుణమ్మ,వార్డు సభ్యులు,వివిధ శాఖల అధికారులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు..

# 765 కెవి హైటెన్షన్ లైన్ల బాధిత రైతులకు న్యాయం చేయాలి

కడ్తాల్ రైతులతో కలిసి జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత

మాజీ ఎమ్మెల్యేలు జైపాల్ యాదవ్, అంజయ్య యాదవ్, సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి: రైతుల పొలాల గుండా 765 కెవి హైటెన్షన్ విద్యుత్ స్తంభాలు, తీగలు వేయడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని మాజీ ఎమ్మెల్యేలు జైపాల్ యాదవ్, అంజయ్య యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. కడ్తాల్, కేశంపేట్ మండలాల్లోని పలు గ్రామాల మీదుగా వెళ్తున్న 765కేవీ 'బీదర్ – మహేశ్వరం' నూతన విద్యుత్ లైన్‌తో తలెత్తుతున్న సమస్యలపై శుక్రవారం వారు రంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ చంద్రారెడ్డికి వినతిపత్రం అందజేశారు. సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి.. ఇతర రైతులతో కలిసి కలెక్టర్ కార్యాలయంలో జేసీకి పరిస్థితిని వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హైటెన్షన్ విద్యుత్ లైన్ల ఏర్పాటు వల్ల వ్యవసాయ భూముల వినియోగంపై, పంటల ఉత్పత్తిపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతుందన్నారు. రైతులు తమ పొలాలను సాగు చేసుకోలేకపోవడమే కాకుండా, క్రయవిక్రయాలకు కూడా వీలులేకుండా పోయి తీవ్రంగా నష్టపోతున్నారని వివరించారు. అలాగే శరవేగంగా అభివృద్ధి చెందుతున్న కడ్తాల్ మండల కేంద్రానికి సమీపంలో ఈ లైన్ల ఏర్పాటు వల్ల ఆ ప్రాంత అభివృద్ధి కుంటుపడుతుందని తెలిపారు. బాధిత రైతులకు న్యాయం జరిగేంతవరకు వారి పక్షాన పోరాడతామని, అవసరమైతే రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని నాయకులు స్పష్టం చేశారు. కాగా, రైతులకు న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కడ్తాల్ మాజీ ఉప సర్పంచ్ కడారి రామకృష్ణ, గుదె రాములు యాదవ్, గూడూరు జంగారెడ్డి, గూడూరు పెంటారెడ్డి, కందికంటి శ్రీరాములు, గుదె పర్వత్ కుమార్ యాదవ్, గిరి యాదవ్, గోరేటి శ్రీశైలం, గోరేటి చంద్రశేఖర్, జంగయ్య, యాదయ్య, కేశవులు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.






## విద్యార్థులు మత్తు పదార్థాలను అరికట్టాలి

- యువత సన్మార్గంలో నడవాలి
- ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ ఎం.ప్రియ

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** సామాజిక బాధ్యత గా బాధ్యతగల పౌరులుగా మత్తు పదార్థాలను అరికట్టడంలో ముందుండాలని మంచుకొండ ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ ఎం.ప్రియ అన్నారు. శుక్రవారం నాడు ఎస్.ఆర్.బి.జి.ఎన్.ఆర్ కళాశాల యాంటీ డ్రగ్ కమిటీ–ఎన్.సి.సి ,ఎన్.ఎస్.ఎస్ విభాగాల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక అవగాహన కార్యక్రమం లో విద్యార్థులకు పలు సూచనలు చేశారు.మత్తుపదార్థాల వినియోగం, రవాణా లో సహకరించడం లాంటి సంఘ వ్యతిరేక చర్యలకు దూరంగా ఉండాలని కోరారు.దేశ సంపదైన యువత సన్మార్గంలో నడవాలని సూచించారు.కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ ఏ.ఎల్.ఎన్ శాస్త్రి,డా.శ్రీనివాస్ , యాంటీ డ్రగ్ కమిటీ కన్వీనర్ డా.మౌలానా కరీం, ఐ.క్యూ.ఏ.సి కోఆర్డినేటర్ డా.ఎం.సునంద, కెమిస్ట్రీ విభాగాధిపతి డా.వీరన్న ,ఎన్.సి.సి ఆఫీసర్ డా.ఓంకార్, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డా.ఎం.పిచ్చయ్య, డా.పి.ధర్మయ్య విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ సోషల్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ ( టి ఎస్ ఎస్ ఓ )

- విద్య ప్రతి విద్యార్థి యొక్క ప్రాథమిక హక్కు



**న్యూస్ 24 రంగారెడ్డి జిల్లా శంషాబాద్ జోన్ ఏప్రిల్ 08:** అయితే రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు, ముఖ్యంగా జీవో ఎంఎస్ నం. 1 మరియు విద్యా హక్కు చట్టం ( ఆర్ టి ఈ ) ను ఉల్లంఘిస్తూ నడుస్తున్నాయి. అనేక విద్యాసంస్థలు సరైన గ్రౌండ్లు లేకుండా, బీఈడీ అర్హతలేని ఉపాధ్యాయులతో, కనీస భద్రతా ప్రమాణాలు లేకుండా నడుస్తున్నాయి. ఫైర్ సేఫ్టీ లేకుండా, ఇరుకైన గదుల్లో గాలి సరిగా రాకుండా విద్యార్థులను ఉంచడం, శుభ్రత, శానిటేషన్, తాగునీటి సదుపాయాలు సరిగా లేకపోవడం వల్ల విద్యార్థుల ఆరోగ్యం మరియు ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయి. ఇలాంటి పరిస్థితులు విద్యార్థుల శారీరక మరియు మానసిక అభివృద్ధిపై తీవ్ర ప్రభావం చూపుతూ, సమాజ భవిష్యత్తుకు ముప్పుగా మారుతున్నాయి. మా డిమాండ్లు: ఈ సమ్మర్ సెలవుల్లో రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలలపై సమగ్ర తనిఖీలు నిర్వహించాలి జీవో ఎంఎస్ నం. 1 మరియు (ఆర్ టి ఈ ) నిబంధనలు ఉల్లంఘిస్తున్న పాఠశాలలను గుర్తించాలి నిబంధనలు పాటించని పాఠశాలలపై తక్షణ చర్యలు తీసుకోవాలి విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, నాణ్యమైన విద్యను ఖచ్చితంగా అమలు చేయాలి జూన్ నెలలో విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే కఠిన చర్యలు తీసుకుని, తల్లిదండ్రులు మరియు విద్యార్థుల్లో ఉన్న ఆందోళనలను నివారించాలి. విద్యార్థుల భవిష్యత్తు కాపాడటం ప్రభుత్వ బాధ్యత. సమాజం, మేధావులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి స్పందించాల్సిన సమయం వచ్చింది. ఎం. లక్ష్మీ నివాస్ రాష్ట్ర అధ్యక్షుడు తెలంగాణ సోషల్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ ( టి ఎస్ ఎస్ ఓ )

# రైతుల శ్రేయస్సే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- వివేక ఎఫ్పిఓ సేవలు అభినందనీయం.
- పంచాయతీరాజ్ శాఖ రాష్ట్ర డైరెక్టర్ గుమ్మడి సోమయ్య.

**క్రైమ్ మిర్రర్,మంగపేట:** రైతుల శ్రేయస్సే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని పంచాయతీరాజ్ శాఖ రాష్ట్ర డైరెక్టర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుమ్మడి సోమయ్య అన్నారు.శుక్రవారం మండలంలోని అకినేపల్లి మల్లారం గ్రామంలో వివేకా ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ సంస్థ ఆధ్వర్యంలో జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డితో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం నాసిరెడ్డి సాంబశివరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గుమ్మడి సోమయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క నాయకత్వంలో రైతులకు వ్యవసాయ రంగానికి అనేక రకాల పథకాలను వేలాది కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించి అమలు చేస్తున్నారని తెలిపారు. వ్యవసాయ పంటలకు కనీస గిట్టుబాటు ధర సన్నధాన్యానికి రూ, 500 బోనస్ ప్రభుత్వం కల్పిస్తుందన్నారు.నాసిరెడ్డి సాంబశివరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివేక రైతు ఉత్పత్తిదారుల సంఘం స్థానిక రైతాంగానికి మేలైన వరి విత్తనాలు పిచికారి యంత్రాలు,శిల్పాలిన్ కవర్లను సబ్సిడీపై పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా సాంబశివరెడ్డి మాట్లాడుతూ తమ సంఘానికి ప్యాడి ప్రోక్యూర్ మెంట్ సెంటర్ మంజూరు చేసినందుకు మంత్రి సీతక్క గ్రామ రైతాంగం తరపున కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గా



ఇటీవల నియమితులై మొదటి సారి గ్రామానికి వచ్చిన సందర్భంగా గుమ్మడి సోమయ్యను స్థానిక కాంగ్రెస్ నాయకులు శాలువా కప్పి పూల బొకే అందజేసి గజమాలతో ఘనంగా సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి సయ్యద్ షా ఫైసల్ హుస్సేని పౌరసరఫరాల జిల్లా మేనేజర్ కృష్ణవేణి పౌరసరఫరాల డిప్యూటీ తాహసిల్దార్ విజయ్ కుమార్ మంగపేట తహసిల్దార్ తోట రవీందర్,ఎంపీడీవో బద్రు నాయక్ ఎస్సై టీవీఆర్. సూరి ఏటూరు నాగారం సిఐ.అనుముల శ్రీనివాస్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మైల జయరామిరెడ్డి జిల్లా లారీ ఓనర్స్ ప్రెసిడెంట్ రాంబాబు వ్యవసాయ అధికారి చేరాలు ఏఈఓ.భావన జిపిఓ. కృష్ణవేణి ఐకెపి అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు,స్థానిక రైతులు మహిళలు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా కమ్యూనిస్ట్ దిగ్గజం కామ్రేడ్ రజబ్ అలీ స్ఫూర్తితో బలమైన ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలి

- సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం.హేమంతరావు పిలుపు.
- నీతి నిజాయితీకి నిరాడంబర జీవితానికి నిలువెత్తు నిదర్శనం రజబ్ అలీ ఆశయాలకు పునరంకితం అవుతూ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలి.
- సీపీఐ జిల్లా కార్యదర్శి దండి.సురేష్ పిలుపు.
- పాపటపల్లి,చిమ్మపూడి గ్రామాలలో జరిగిన రజబ్ అలీ 30వ వర్ధంతి సభలో పిలుపు.
- మండలంలో వ్యాప్తంగా ఘనంగా జరిగిన సీపీఐ పార్టీ జిల్లా నిర్మాతల్లో ప్రముఖులు కామ్రేడ్ రజబ్ అలీ గారి 30వ వర్ధంతి వేడుకలు.

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో::** ఖమ్మం జిల్లా కమ్యూనిస్ట్ దిగ్గజం కామ్రేడ్ రజబ్ అలీ పోరాట స్ఫూర్తితో బలమైన ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలనీ,నీతి నిజాయితీకి నిరాడంబర జీవితానికి నిలువెత్తు నిదర్శనం రజబ్ అలీ ఆశయాలకు పునరంకితం అవుతూ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలనీ సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం.హేమంతరావు,జిల్లా కార్యదర్శి దండి సురేష్ లు పిలుపునిచ్చారు. భారత కమ్యూనిస్ట్ పార్టీ జిల్లా నిర్మాతల్లో ప్రముఖులు మాజీ శాసన సభ్యులు కామ్రేడ్ రజబ్ అలీ గారి 30వ వర్ధంతి సందర్భంగా స్థానిక మండలంలోని పాపటపల్లి,చిమ్మపూడి, కోయచలక, పంగిడి, ఈర్లపూడి, పుటానీ తండా గ్రామాలలో రజబ్ అలీ గారి విగ్రహాలకు,చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా పాపటపల్లి, చిమ్మపూడి గ్రామాలలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు చింతల రమేష్ అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ రజబ్ అలీ గారు ఖమ్మం నుండి ఒకసారి, సుజాత నగర్ నుండి నాలుగు సార్లు వరుసగా యం.ఎల్.ఏ అయిన కనీసం ఉండడానికి ఇల్లు కూడా కట్టుకోవాలనీ కానీ,ఆస్తులు సంపాదించుకోవాలని కానీ చూడకుండా అనునిత్యం పేదల పెన్నిధిగా పేరొందిన మహా నాయకుడు అన్ని, ఈ ప్రాంతాల్లో పేదలకు లక్షల ఎకరాల భూములను, ఇళ్ల స్థలాలను పంచిన ఘనత రజబ్ అలీ గారికే దక్కుతుందని వారు తెలిపారు.జిల్లాలో కమ్యూనిస్ట్ పార్టీ ఉద్యమ నిర్మాణంలో అనేక ఆటంకాలు ఆటుపోట్లు నిర్బంధాలు దాడులు జైలు జీవితాలు ఎదురైన మొక్కవోని దీక్షతో ఒక వైపు పార్టీని, ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకున్నాడని,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా సుపరిపాలన అందించాడనీ, ఆయన స్ఫూర్తితో



ప్రజా పోరాటాలను ఉధృతం చేసి జిల్లాలో కమ్యూనిస్ట్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలనీ కార్యకర్తలకు వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు షేక్ జానిమియా,ఏపూరి లతాదేవి,జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్,పోటు కళావతి,తాటి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి శాఖమూరి శ్రీనివాసరావు, చిమ్మపూడి, కోయచలక గ్రామాల సర్పంచ్,ఉప సర్పంచ్ లు కోటేరు నర్సిరెడ్డి, జూల.వెంకటేశ్వర్లు, బలుసుపాటి శషయ్య, మద్దంశెట్టి.హనుమంతరావు, సీపీఐ మండల,గ్రామాల నాయకులు ప్రొద్దుటూరు.వెంకటరెడ్డి, వద్దేజగనాదరెడ్డి, రజబ్ అలీ గారి కుటుంబ సభ్యులు యం.డి.ఖాజాబీ,మహబూబి,గౌషా బేగం, సలిమా, బానోతు నాగేశ్వరరావు, ఉషబాబు, కృష్ణారావు, మధు, వంకాయలపాటి వేణు, గాడిచర్ల సత్యనారాయణ, మోహన్ రావు, విష్ణుమూర్తి, పావురాలవెంకన్న వివిధ పార్టీలకు చెందిన నాయకులు బోయినపల్లి లక్ష్మణ్ గౌడ్, జోనేబోయిన పాపయ్యా, ప్రొద్దుటూరు కోటిరెడ్డి, దొంతు సత్యనారాయణ, పద్మనాభం, యండపల్లి నర్సయ్యా, చెరుకూరి రామారావు, నాగండ్ల భద్రయ్య, పొనగంటి రామచంద్రయ్య, అప్పని శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు.



## జూన్ 2నాటికి ఆసుపత్రి భవనం ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలి

- ఈ ఈ రామ్మోహన్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (ఆమనగల్లు):** ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా కాంట్రాక్టర్లు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామ్మోహన్ రెడ్డి సూచించారు. శుక్రవారం ఆమనగల్లు పట్టణ కేంద్రంలో నిర్మాణం పనులు కొనసాగుతున్న ప్రభుత్వ ఆసుపత్రిని డీఈ కోటయ్య తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన వైద్య సేవలను మరింత అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వం రూ.17.50కోట్ల రూపాయల వ్యయంతో 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం చేపట్టిందని తెలిపారు. వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజలకు మరింత చేరువలో వేగవంతమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. పనుల్లో నాణ్యత లోపం ఉండవద్దని, వేగవంతంగా పనులు చేయాలని ఆయన కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో.. కేవన్ఆర్ సేవాదళంవ్యవస్థాపక అధ్యక్షులు మెకానిక్ బాబా, సైట్ ఇంచార్జ్, శంకర్, బాలకృష్ణ, గడిగేశీను, తదితరులు పాల్గొన్నారు.

## చిల్లర్గిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన గ్రామ సర్పంచ్

**పిట్లం క్రైమ్ మిర్రర్ న్యూస్:** పిట్లం మండలం చిల్లర్గి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద మంజూరైన రూ.35 లక్షల వ్యాయంతో చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం గ్రామ సర్పంచ్ రాధా మురళీధర్ గౌడ్ స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ....గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని,నాణ్యతతో సిసి రోడ్డు నిర్మాణం చేపడుతున్నామని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి,నాయకులు నిఖిల్ గౌడ్,పాలకవర్గ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.





# అమెరికా సామ్రాజ్యవాదానికి ఘోరమైన ఓటమి

- బలవంతుడిపై బలహీనుడు చేసిన యుద్ధంలో
- ట్రంప్ దురహంకారానికి సరైన గుణపాఠం జరిగింది
- అంతర్జాతీయ రాజకీయాలలో ప్రాముఖ్యతను కోల్పోయిన భారత్
- సిపిఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం.

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** సామ్రాజ్యవాద అహంకారంతో ప్రపంచ దేశాలపై ఆధిపత్యం చెలాయించడానికి, ప్రపంచ వనరులను దోపిడీ చేయడానికి అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు ఇరాన్ పై దాడులు చేశాయని, సామ్రాజ్యవాదరంకారంలో ఇరాన్ నాగరికతను ఒక్క రాత్రిలో సర్వనాశనం చేస్తామని, రాతి యుగానికి మళ్లీ ఇరాన్‌ను తీసుకువెళతానని ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అహంకారానికి తగిన గుణపాఠం చైనా సాంకేతిక సహకారంతో ఇరాన్ చెప్పిందని సిపిఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు. శుక్రవారం ఖమ్మం బోడేపూడి భవనంలో సిపిఐ(ఎం) జిల్లా స్థాయి ప్లీనం మాచర్ల భారతి అధ్యక్షతన జరిగింది. ఈ ప్లీనంకు ముఖ్య అతిథిగా హాజరైన పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ ఇరాన్ పాలకవర్గం మీద అమెరికా అధ్యక్షుడు ట్రంపుకు, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుకూ కక్ష ఉన్నా, తమకు అనుకూలంగా ఇరాన్ పాలన చేయకపోయినా, అక్కడి మత ప్రేరిత పాలనా పద్ధతులు నచ్చకపోయినా, ఇరాన్ ప్రభుత్వాన్ని ఉంచాలా, దించాలా అన్నది అక్కడి పాలన ఫలితాలను అనుభవించే ప్రజలే నిర్ణయించుకోవాలని, ఆ హక్కుని హరించే అధికారం మరో దేశానికి ఉండకూడదని అన్నారు. ఇరాన్ పాలకవర్గం తమకు పాదాక్రాంతం కాకపోతే ఆ దేశ నాగరికతనే నాశనం చేస్తామంటూ ఆనాటి హిట్లర్ లాగా ట్రంపు హెచ్చరికతో ప్రపంచ దేశాలతో పాటు అమెరికా వ్యాప్తంగా ఆందోళనలు జరిగాయని తెలిపారు. చైనా సాంకేతిక సహకారంతో బలవంతుడిపై బలహీనుడు చేసిన యుద్ధంలో ప్రపంచ పోలీస్, అత్యంత ఆర్థిక శక్తి కలిగిన అమెరికాను ఎదిరించి ఇరాన్ నిలిచిందని అన్నారు. వియత్నాం యుద్ధం అనుభవాలను ట్రంపు తెలుసుకోవాలని, కమ్యూనిస్టుల పాలనలో ఉన్న ఉత్తర వియత్నాంలో 9 లక్షల మంది సైనికులు చనిపోతే అమెరికా మద్దతుతో పాలన సాగిన దక్షిణ వియత్నాంలో 1,85,000 మంది మరణించారు. వియత్నాం పౌరులు 20 లక్షల దాకా చనిపోయారు. యుద్ధానికి మద్దతుగా దక్షిణ కొరియా, ఫిలిప్పీన్స్, థాయిలాండ్, ఆస్ట్రేలియా, న్యూజిల్యాండ్ సైన్యాలను




అమెరికా రంగంలోకి దించిందని గుర్తు చేశారు. 20 ఏళ్లపాటు వియత్నాంలో అమెరికా యుద్ధం చేసిందని, చివరికి ఏమీ చేయలేక 1973లో సైన్యాలను వెనక్కి రప్పించుకోవాల్సి వచ్చిందని, తమ ప్రభుత్వం సాగిస్తున్నది ధర్మయుద్ధం కాదని అమెరికా విద్యార్థులూ యువకులూ వీధుల్లోకి వచ్చి నిరసన ప్రదర్శనలు చేశారని తెలిపారు. రాజకీయ సంకల్ప బలం, జాతీయవాదం కలగచేసే ప్రేరణ, ప్రాణాలొడ్డే త్యాగనిరతి ఉన్న ప్రజల ముందు ఆయుధబలం అంతిమంగా ఓడిపోతుందని నాడు వియత్నాం చరిత్ర, నేను ఇరాన్ యుద్ధం నిరూపించిందని అన్నారు. ఇరాన్ అనూహ్య సమరశీలతను ప్రదర్శించిందని. అమెరికా, ఇజ్రాయెల్‌ల ఏకపక్ష యుద్ధానికి నాటో దేశాలు సైతం సహాయనిరాకరణ చేయటం ఇరాన్‌కు నైతిక విజయం అన్నారు. చైనా, రష్యా అండతో అమెరికా, ఇజ్రాయిల్ సామ్రాజ్యవాదంపై ఇరాన్ విజయం సాధిస్తే, అంతర్జాతీయ రాజకీయాలలో భారత్ తాన ప్రాముఖ్యతను కోల్పోయిందని విమర్శించారు. అమెరికా చెప్పింది చేసే దుర్మార్గపు అలవాటు ఉన్న మోడీ పాలనలో భారత దేశం తన స్థాయి దిగజారిందని, పాకిస్తాన్ మధ్యవర్తిత్వం నడిపిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు,బండి రమేష్, వై విక్రమ్, బుగ్గవీటి సరళ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, బొంతు రాంబాబు, భూక్య వీరభద్రం, యర్రా శ్రీనివాసరావు, బండి పద్మ, మెరుగు సత్యనారాయణ, మడుపల్లి గోపాల్ రావు జిల్లా కమిటీ సభ్యులు, మండల కార్యదర్శులు, మండల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే ట్రాక్ నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు ఎకరానికి కోటి యాభై లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలి

- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ

**భువనగిరి, ఏప్రిల్ 10(క్రైమ్ మిర్రర్):** నడికుడి నుండి బీబీనగర్ వరకు రెండవ లైన్ రైల్వే కట్ట (ట్రాక్) నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు బహిరంగ మార్కెట్ రేటు ప్రకారం కోటి యాభై లక్షల రూపాయలు (1.50) నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేసినారు. శుక్రవారం భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో సీపీఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా రైల్వే ట్రాక్ నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులతో ముఖాముఖిగా చర్చించి వారి సమస్యలను తెలుసుకున్న అనంతరం నర్సింహ మాట్లాడుతూ వందల సంవత్సరాలుగా రెక్కలు ముక్కలు చేసుకుని భూమి మీద ఆధారపడి జీవిస్తున్న రైతులు ప్రభుత్వ అవసరాల పేరుతో భూములను గుంజుకోవడంతో వీధినా పడుతున్నారని, అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వెలిబుచ్చారు. పాలకులు అవసరాల కోసం భూములు తీసుకునే ముందు అనేక మాయ మాటలు చెబుతూ భూములు తీసుకున్న తర్వాత తగిన నష్టపరిహారం చెల్లించే విధంగా బాధ్యత తీసుకోవడం లేదని విమర్శించారు. అనాజిపురం గ్రామంలో ఒక ఎకరం బహిరంగ మార్కెట్లో కోటి యాభై లక్షల రూపాయలకు పైగా ధర పలుకుతుందని ప్రభుత్వం మాత్రం రిజిస్ట్రేషన్ రేటు ప్రకారం 22 లక్షల రూపాయలు ఎకరానికి నష్టపరిహారం చెల్లిస్తామని చెప్పడం ఎట్లా కరెక్ట్ అని ప్రశ్నించారు. ప్రభుత్వం ఇచ్చే నష్టపరిహారం ఇతర ప్రాంతంలో 10 గుంటల భూమి కూడా రాదని అన్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ, జిల్లా కలెక్టర్ బాధ్యత తీసుకొని రైల్వే కట్ట నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులందరికీ బహిరంగ మార్కెట్ రేటు ప్రకారం నష్టపరిహారం చెల్లించే విధంగా ప్రభుత్వాన్ని ఒప్పించాలని, రైల్వే డిపార్ట్ మెంట్ లో భూములు కోల్పోతున్న ఒక్కొక్క రైతు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని నర్సింహ కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదనూరి మల్లేశం , సిపిఎం సీనియర్ నాయకులు గునుగుంట్ల శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ రాయపురం సురేష్ , సిపిఎం శాఖ కార్యదర్శి ఏదునూరి వెంకటేష్ , సిపిఎం గ్రామ నాయకులు తోటకూరి మల్లేష్ , బొల్లెపల్లి ప్రవీణ్ , రైతులు ఏదునూరి శ్రీశైలం , అందె శ్రీనివాస్ , గోగు మల్లేశం , ఏదునూరి కేశవులు తదితరులు పాల్గొన్నారు.



## వ్యవసాయ మార్కెట్లో కూల్చివేసిన ప్రహరీ గోడను వెంటనే నిర్మాణం చేయాలి

- అధికారుల,ప్రజాప్రతినిధుల నిర్లక్ష్య వైఖరి విడనాడాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జహంగీర్



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** వలిగొండ వ్యవసాయ మార్కెట్లో గత సంవత్సరం కూల్చివేసిన ప్రహరీ గోడను నిర్మించకుండా నిర్లక్ష్యం చేస్తున్న అధికారుల ప్రజాప్రతినిధుల వైఖరి వెంటనే వీడాలని నూతన గోడ నిర్మాణం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జహంగీర్ డిమాండ్ చేశారు. శుక్రవారం వలిగొండ వ్యవసాయ మార్కెట్లోకూలిపోయిన ప్రహరి గోడను పరిశీలించి మార్కెట్ కార్యాలయం ముందు సిపి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం రోడ్డు నిర్మాణం కొరకు ప్రహరి గోడను కూల్చివేశారని ఆ సమయంలోనే మార్కెట్లో ధాన్యం పోసిన రైతులకు చెందిన ధాన్యం అకాల వర్షం కారణంగా పక్కనుండి ప్రవహిస్తున్న భీమ లింగం కాల్వలోకి ధాన్యం కొట్టుకుపోయి వందలాది బస్తాల ధాన్యం నష్టం జరిగిందని అయినప్పటికీ ప్రభుత్వం కానీ మార్కెట్ అధికారులు గాని కనీసం రైతులను ఆదుకున్న పరిస్థితులు కూడా లేవని గోడ కూల్చివేసి సంవత్సరం గడుస్తున్న నేటికీ గోడను నిర్మాణం చేయలేకపోయారని తిరిగి మళ్లీ రైతులు మార్కెట్లో ధాన్యం పోస్తున్నారని మళ్లీ అకాల వర్షాలు వచ్చినప్పుడు రైతులు నష్టపోయే ప్రమాదం ఉన్నప్పటికీ స్థానిక ఎమ్మెల్యే అధికారులు, ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఏమిటని ప్రశ్నించారు, ఇప్పటికైనా వెంటనే స్పందించి కూల్చివేసిన గోడను వెంటనే నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు,మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య,మండల కార్యదర్శివర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్,కూర శ్రీనివాస్,మెరుగు వెంకటేశం, కందడి సత్తిరెడ్డి,మండల కమిటీ సభ్యులు కలుకూరి రామచందర్,కర్ణకంటి యాదయ్య,కవిడే సురేష్,దుబ్బ లింగం,బూడిద మనమ్మ,నాయకులు కొండూరు,సత్తయ్య,శీలం ఇందిర,రాధారపు మల్లేశ,చేగురి నగేష్,గూడూరు బుచ్చిరెడ్డి,గంగాపురం వెంకటేశం,తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపిడిఓ రాములు నాయక్

**ఆత్మకూరు(ఎం)క్రైమ్ మిర్రర్, ఏప్రిల్ 10:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పారుపల్లి గ్రామం శుక్రవారం రోజు మండలాభివృద్ధిఅధికారి జె రాములు నాయక్ ఉపాధి హామీ పనులు జరుగుతున్న పని ప్రదేశానికి వెళ్లి పనులను పరిశీలించారు. అనంతరం కూలీలతో మాట్లాడుతూ వేసవికాలం ఎండలు ఎక్కువగా ఉంటున్నందున ఉదయం పూటనే వచ్చి పనులు పూర్తిచేసుకోవాలనీ అన్నారు. వడదెబ్బకు గురికాకుండా ఉండాలని సూచించారు. పలు అంశాలపై చర్చించి పలు సలహాలు సూచనలు చేశారు. వీరివెంటా ఉపాధి హామీ ఏపీఓ రమేష్, పంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.



## ప్రతి గడపకూ సంక్షేమ కాంతి.. ప్రతి రైతుకూ ప్రభుత్వ భరోసా : మంత్రి పొంగులేటి

- కూసుమంచి మండలంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సుడిగాలి పర్యటన
- రూ. 1.52 కోట్లతో ప్యాక్స్ గోదాముల ప్రారంభం
- 191 మంది బాధితులకు రూ. 58.58 లక్షల సీఎంఆర్ఎఫ్ ఊరట

అర్హులైన ప్రతి నిరుపేదకూ ఇందిరమ్మ ఇళ్లు



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** రాష్ట్రంలో పేదల పక్షపాతిగా, ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యాన్ని నడిపిస్తోందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన కూసుమంచి మండలంలో సుడిగాలి పర్యటన చేపట్టారు. చేగొమ్మ గ్రామంలో రూ. 1.52 కోట్లతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం గోదాములను మంత్రి పొంగులేటి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. రైతును రాజు చేయడమే ప్రభుత్వ ప్రధాన సంకల్పమని పేర్కొన్నారు. కేవలం నాలుగు నెలల్లోనే రూ. 20,670 కోట్ల మేర రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించాం. ఏడాదికి ఎకరానికి రూ. 12 వేలు అందిస్తూ, సన్న వడ్లకు రూ. 500 బోనస్ ఇస్తున్నాం. భూ వివాదాలకు శాశ్వత పరిష్కారంగా సర్వే మ్యాప్‌లతో కూడిన కొత్త పాస్ పుస్తకాలను రాష్ట్రవ్యాప్తంగా 3.80 లక్షల మందికి అందజేశాం. కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో 191 మంది బాధితులకు రూ. 58.58 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంత్రి గారు పంపిణీ చేశారు. వైద్యం కోసం పేదవాడు అప్పుల పాలు కాకూడదన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయమని, అందుకే గతంలో కంటే రెట్టింపు నిధులను వైద్యానికి వెచ్చిస్తున్నామని మంత్రి తెలిపారు. అనంతరం వెంకటాపురంలో దేపంగి శ్రీకాంత్ నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్న మంత్రి గారు.. అర్హులైన ప్రతి పేదవాడికి సొంతింటి కల నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. మంత్రి వెంట జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సీపీ సునీల్ దత్, మునిసిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత, పాలేరు ప్రత్యేక అధికారి రమేష్, ఆర్డీఓ శ్రీనివాస్, వ్యవసాయ అధికారి పుల్లయ్య, తహసీల్దార్ సైదులు, ఎంపీడీఓ, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే సమీక్ష.

- అభివృద్ధి పనుల వేగవంతానికి ఆదేశాలు..



**సైబరాబాద్ క్రైమ్ మిర్రర్ :** సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే ఐఏఎస్ శుక్రవారం అన్ని విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జోన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న పనులు, 99 రోజుల ప్రణాళిక లక్ష్యాలపై దిశానిర్దేశం చేశారు. ముఖ్యమైన నిర్ణయాలుఇంజనీరింగ్ విభాగం 50 శాతానికి పైగా పూర్తయిన పనులను 99 రోజుల ప్రణాళికలోగా పూర్తి చేయాలి. రోడ్లపై గుంతలను గుర్తించి ప్రతి 15 రోజులకోసారి నివేదిక ఇవ్వాలి. ఏప్రిల్ 15 లోగా పూడికతీత పనులు పూర్తి కావాలి. పార్కులు, క్రీడలు అమీన్‌పూర్ పార్కు పనుల ఆవశ్యకతను తనిఖీ చేయాలి. ఏప్రిల్ నెలాఖరులోగా క్రీడల అభివృద్ధి పనులను గడువులోగా పూర్తి చేయాలి. కొత్త స్టేడియాల కోసం ఖాళీ స్థలాలను గుర్తించి సోమవారంలోగా వివరాలు ఇవ్వాలి. టౌన్ ప్లానింగ్: పటాన్‌చెరు పరిధిలోని పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి. ఖాజాగూడలోని ఎం.జె.ఆర్ బిల్డింగ్ సెల్లార్ స్ట్రక్చరల్ అనాలిసిస్ కోసం జె ఎన్ టి యు అధికారులకు లేఖ రాయాలని ఆదేశించారు. జంక్షన్ల అభివృద్ధి: ఫుట్‌పాత్‌లు, మీడియన్ పెయింటింగ్ పనులకు సంబంధించి సర్కిల్ వారీగా ప్రతిపాదనలను సోమవారంలోగా సిద్ధం చేయాలి. ట్రాఫిక్ , నీటి నిల్వ సమస్యలు: ట్రాఫిక్ పోలీసులు గుర్తించిన 18 నీటి నిల్వ పాయింట్ల వద్ద శాశ్వత పరిష్కారాలు చూపాలి. సాధ్యం కాని చోట తాత్కాలిక చర్యలు చేపట్టాలి. ఫిర్యాదుల పరిష్కారం (గ్రివెన్సెస్): ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి. ముఖ్యంగా టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ విభాగాల ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి వారానికోసారి సమీక్షించనున్నారు. అభివృద్ధి పనుల్లో జాప్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పని చేయాలని హేమంత్ బోర్ఖడే ఐఏఎస్అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఉప కమిషనర్ ఎస్ఈ విభాగాల అధికారులు హాజరయ్యారు.

## మహిళా అభివృద్ధి-సాధికారతపై సర్వపల్లిలో అవగాహన కార్యక్రమం

**ఆత్మకూరు(ఎం)క్రైమ్ మిర్రర్, ఏప్రిల్ 10:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం సర్వేపల్లి గ్రామం శుక్రవారం రోజు మహిళా భవనంలో బోస్కో సేవ కేంద్రం మరియు వేల్డ్ సౌజన్యంతో నీడ్స్ మంచి పరిసరాల విద్యా అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. మహిళా అభివృద్ధి-సాధికారతపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన సందర్భంగా నీడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం మాట్లాడుతూ మహిళా సాధికారత అంటే స్త్రీలు తమ జీవిత నిర్ణయాలను తామే తీసుకునేలా విద్య ఆర్థిక స్వాతంత్ర్యత సామాజిక సమానత్వం చట్టపరమైన హక్కుల ద్వారా బలోపేతం స్త్రీలు కేవలం ఇంటికే పరిమితం కాకుండా తాను స్వశక్తిపై విశ్వాసంతో ఆర్థిక రంగాలలో నిర్ణయాధికారం పొందడమే మహిళాభివృద్ధి మహిళా సాధికారత అని అన్నారు. ఈ



కార్యక్రమంలో తెలంగాణ కోఆర్డినేటర్ ఏ శిరీష,వీబీకే ఎ లావణ్య,భారతమ్మ, కవిత, కె చంద్రకళ,డి పద్మ, సత్తమ్మ, మనమ్మ, పెద్ద లక్ష్మి, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సంస్కరణల పితామహుడు జ్యోతిబా పూలే



**సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 10(క్రైమ్ మిర్రర్):** జ్యోతిరావు పూలే 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్రలో గోవిందరావు చిన్నాబాయి దంపతులకు జన్మించాడు వెలుగును సూచిస్తూ అతని తల్లిదండ్రులు అతనికి జ్యోతి అనే పేరు పెట్టారు. ఆ రోజుల్లోనే కుమారునికి చదువు చెప్పించాలనే ఆలోచన తండ్రి గోవిందరావుకి కలిగింది.అయితే బ్రాహ్మణేతరులకు విద్య నేర్పే సంప్రదాయం ఆనాడు లేదు దింతో పూలే తండ్రి తన కుమారుడికి విద్యా నేర్పించడానికి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు.తండ్రి పట్టుదలతో పూలే క్రమంగా మరాఠీ భాష పై పట్టు సాధించారు.పగలు తండ్రికి పనిలో సహాయపడుతు రాత్రిళ్లు గుడ్డి దీపం వెలుగులో చదువుకునేవాడు,క్రమంగా ఆయన ఇంగ్లీష్ భాషపై కూడా పట్టు సంపాదించాడు.నాటి ఆచారాల ప్రకారం ఆయనకు 13 ఏళ్ళకే వివాహం జరిపించారు. వధువు పుణె వద్ద ఉన్న కవాడీ గ్రామానికి చెందిన సావిత్రిబాయి పెళ్లి సమయానికి ఆమె వయస్సు ఎనిమిదేళ్ళు.నిమ్న వర్గాల బాలికల కోసం పూలే పాఠశాల స్థాపించినప్పుడు ఆయన ఉపాధ్యాయునిలు దొరక్క ఇబ్బంది పడుతున్నాడని గమనించిన ఆమె తను స్వయంగా ఉపాధ్యాయురాలిగా మారారు.

అప్పట్లో మహారాష్ట్ర లో వచ్చిన కరువు కాటకాలల్లో ఆమె చేసిన సేవలు అపూర్వం. రాష్ట్రంలో ప్లేగువ్యాధి ప్రబలిన రోజుల్లో రోగులకు సేవ చేస్తూ ఆ ప్లేగు వ్యాధికే ఆయె బలయ్యారు. జ్యోతిరావ్ పూలే జీవితంలో జరిగిన ఓ ఘటన ఆయన జీవన గమనాన్ని మార్చేసింది ఓ బ్రాహ్మణ స్నేహితుని ఆహ్వానాన్ని మన్నించి వివాహానికి వెళ్లిన పులేకి ఊరేగింపులో బ్రాహ్మణులు తప్ప ఎవరు ఉండకూడదన్న మాటలు సూలల్లా తాకాయి. అది వర్ణవ్యవస్థ పై ఆయన తిరుగుబాటుకు నాదిగా మారింది. శూద్రులు పడుతున్న బాధలు ఎదుర్కొంటున్న అవమానాల నుంచి వారిని విముక్తి చేయాలని పూలే సంకల్పించారు. తాను బ్రాహ్మణికానికి వ్యతిరేకం కానీ బ్రాహ్మణులకు కాదని ప్రకటించి అగ్రవర్ణాలకు వ్యతిరేకంగా జ్యోతిరావుపూలే పోరాటం చేశారు. విద్యా ద్వారానే నిమ్న వర్గాలకు అణచివేత నుంచి విముక్తి లభిస్తుందన్న దృఢ విశ్వాసంతో ఆయన వారి విద్యా వ్యాప్తి కోసం కృషి చేశారు. విద్యా సంస్థల స్థాపనకు సహృదయులైన విదేశీయుల నుంచి సైతం విరాళాలు సేకరించేవారు. ఆయన సేవలకు విదేశాలలో కూడా ప్రచారం లభించడంతో బ్రిటిష్ ప్రభుత్వం 1852లో పూణే కళాశాల ప్రిన్సిపాల్ చేతుల మీదుగా ఆయనను సన్మానించింది. ఒకానొక సమయంలో అగ్రవర్ణాల వారు ఆయన పేరు ప్రఖ్యాతులు చూసి ఓర్వలేక ఆయనను హత్య చేయించడానికి కూడా ప్రయత్నించారు. అయితే వాటన్నింటి నుంచి ఆయన విజయవంతంగా బయటపడ్డారు.ఆ రోజుల్లోనే ఆయన సతీసహగమనం రూపుమాపడానికి కృషి చేశారు. వితంతు వివాహాలను ప్రోత్సహించారు ఆయనను ఆదర్శంగా తీసుకొని తరువాత కాలంలో ఆంధ్ర రాష్ట్రంలో కందుకూరి వీరేశలింగం,ఉన్నవ లక్ష్మీనారాయణ లాంటివారు వితంతు వివాహాలను జరిపించారు. వితంతువుల కోసం పూలే ఒక శరణాలయం కూడా స్థాపించారు. దేశంలోని విద్యారంగ పరిస్థితులను పరిశీలించేందుకు బ్రిటిష్ ప్రభుత్వం 1882లో ఇండియన్ ఎడ్యుకేషన్ కమిషన్ నునియమించింది.దాని అధ్యక్షుడు హంటర్ పేరిట. హంటర్ కమిషన్ గా పేరుపొందింది. పూలే ఆ కమిషన్ ముందుకు వెళ్లి తన వాదన వినిపించారు.రైతుల నుంచి పన్నులు వసూలు చేస్తున్న ప్రభుత్వం ఆ డబ్బును కేవలం అగ్రవర్ణాల చదువు కోసం మాత్రమే ఖర్చు పెడుతోందని విశ్వవిద్యాలయాలు అగ్రవర్ణాల వారికి మాత్రమే అందుబాటులో ఉన్నాయని ఆరోపించారు.బ్రాహ్మణ పురోహితులు లేకుండా ఆత్మ సాక్షిగా,పెద్దల సాక్షిగా,నిరాడంబరంగా దండలు మార్చుకొని పెళ్లి చేసుకునే పద్ధతిని ఆరోజుల్లోనే ప్రవేశపెట్టిన మానవతావాది జ్యోతిరావ్ పూలే.జ్యోతిరావ్ పూలే రాసిన పుస్తకాలన్నీ సమాజ అభివృద్ధికి దోహదపడ్డాయి. ఆయన రచనల్లో ముఖ్యమైనవి గులాంగిరి అమెరికాలో బానిసత్వాన్ని రద్దు చేసిన లింకన్ తో ఉత్తేజితుడై ఆయన గులాంగిరి ని రచించారు.శాస్త్రాలు,పురాణాల్లో పేర్కొన్న విషయాల గురించి ముఖ్యంగా అవతారాల గురించి జ్యోతిభా దీనిలో తీవ్రంగా చర్చించి బ్రాహ్మణుల మీద తిరుగుబాటు జెండా ఎగురవేశారు. జ్యోతిబాపూలే జీవితం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ లాంటి అనేక మందికి ఆదర్శంగా నిలిచింది.పూలే గడిపిన సాధారణ జీవితం సత్యనిష్టగరిష్టత అహింసాయుత విధానాలు సత్యాగ్రహం మార్గాలు తనను ఎంతో ప్రభావితం చేశాయని గాంధీజీ తన ఆత్మకథలో రాసుకున్నారు. దీన్నిబట్టి పూలే ప్రభావం ఆయనపై ఎంతగా ఉందో తెలుసుకోవచ్చు. విశ్వవిద్యాలయాల్లో కుల రక్కసి విజృంభిస్తున్న నేపథ్యంలో జ్యోతిరావు పూలే బోధనలు, రచనల అవసరం సమాజానికి ఇప్పుడు ఎంతైనా ఉంది. (ఏప్రిల్ 11 మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా..)

గుండమల్ల సతీష్ కుమార్.

# ఉన్నత లక్ష్యాలే విజయానికి తొలి అడుగు: కలెక్టర్ పి. ప్రావీణ్య

**912 తరగతులే జీవితానికి కీలకం చీజుజు, జీజుజు, జూవీజజుకు అప్పటి నుంచే సిద్ధం కావాలి**



**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 10:** విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని వాటి సాధన కోసం నిరంతరం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సూచించారు. శుక్రవారం పటాన్‌చెరు మండలం ముత్తంగిలోని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ఇంటర్ తర్వాత ఉండే పోటీ పరీక్షలకు ఇప్పటి నుంచే సిద్ధమవ్వాలని సూచించారు. విద్యార్థి జీవితంలో 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు అత్యంత కీలక దశగా పేర్కొన్నారు. ఈ సమయంలో కష్టపడి చదివితే భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని తెలిపారు. ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని స్పష్టంగా నిర్ణయించుకుని అంకితభావంతో కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా చీజుజు, జీజుజు ూాఞఝఅషవఞ, జూవీజజు వంటి పోటీ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించేందుకు ప్రభుత్వం ప్రత్యేక శిక్షణ అందిస్తున్నదని చెప్పారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ప్రతిష్టాత్మక కళాశాలల్లో సీట్లు సాధించాలని విద్యార్థులను ప్రోత్సహించారు. జీవితంలో ఎదురయ్యే అవాంతరాలను ధైర్యంగా ఎదుర్కొని ముందుకు సాగాలని, కష్టపడే వారికి విజయమే ప్రతిఫలమని కలెక్టర్ పేర్కొన్నారు. చదువుతో పాటు ఆత్మవిశ్వాసం, పట్టుదల, క్రమశిక్షణ కూడా ఎంతో అవసరమని వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలోని తరగతి గదులు, స్టోర్ రూమ్, వంటగదిని పరిశీలించారు. నూతనంగా ఏర్పాటు చేసిన చపాతీ మేకింగ్ మిషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్శనలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కామధేను ఫౌండేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ లో ఓపెన్ ఫ్లై ఓవర్ ని నిర్మించాలి

**ఆర్డీవోకు వినతిపత్రం అందజేత**

**సిపిఎం పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి**



**చౌటుప్పల్,ఏప్రిల్ 10, క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ హైవే విస్తరణలో భాగంగా చౌటుప్పల్ బస్టాండు ఎదురుగా ఓపెన్ ఫ్లైఓవర్ బ్రిడ్జిని వేయాలని సిపిఎం పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం ఆర్డిఓ శేఖర్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ....చౌటుప్పల్ చెరువు అలుగునీరు సాఫీగా వెళ్లే విధంగా హైవేకి రెండవ వైపు ఉన్న అండర్ డ్రైనేజీ లో కి పైప్ లైన్ ద్వారా కలిపి చెరువు నిండినప్పుడు, చెరువు కట్టకు, కాలనీవాసులకు ,హైవే రోడ్డు పైకి ,షాపుల్లోకి, నీరు రావడం జరుగుతుందని,కావున రెండవ వైపు ఉన్నటువంటి డ్రైనేజీకి పైపులైన్ కలపాల్సిందిగా కోరారు. హైవే రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తిచేసి,రోడ్డుకు ప్రజలు అటువైపుకు వెళ్లే విధంగా తాత్కాలికంగా వెసులుబాటు కలిగించాలని కోరారు. రోడ్డుకు రెండవ వైపు ప్రభుత్వం ఆసుపత్రి, కూరగాయల మార్కెట్, స్కూల్స్, ఉండడంవల్ల ప్రయాణికులు ,ప్రజలు, అటువైపు వెళ్లాలంటే చాలా దూరం నడుచుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి ఉందని, కావున రోడ్డు త్వరగా పూర్తిచేసి తాత్కాలిక రోడ్డు దాటే ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా,నాయకులు బండారు నరసింహ,బత్తుల దాసు, ఆదిమూలన నందీశ్వర్, ఆకుల ధర్మయ్య, కందగట్ల ఆనంద్, కొండే శ్రీశైలం, తూర్పునూరు మల్లేశం, బోయ యాదయ్య, జంగయ్య, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇక్రిసాట్ ఫెన్సింగ్ ఏరియా కాలనీ ని సందర్శించిన కలెక్టర్ ప్రావీణ్య

**బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ సింధు**

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 10:** పటాన్‌చెరు నియోజకవర్గం భారతీనగర్ డివిజన్‌లోని ఇక్రిసాట్ ఫెన్సింగ్ ఏరియా కాలనీని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రవిణ్య, బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి శుక్రవారం సందర్శించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు నేపథ్యంలో ఇళ్ల కూల్చివేత, అపార్ట్‌మెంట్‌ల నిర్మాణంపై కాలనీ ప్రజల అభిప్రాయాలను కలెక్టర్ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో జీఓ 58, జీఓ 59 ద్వారా తమ ఇళ్లకు రెగ్యులరైజేషన్ పట్టాలు పొందినట్లు తెలిపారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద రూ.5 లక్షల ఆర్థిక సహాయం ఇస్తామని చెప్పిన నేపథ్యంలో, తమ ఇళ్లను కూల్చి అపార్ట్‌మెంట్‌లు నిర్మించే ప్రతిపాదనకు వ్యతిరేకమని స్పష్టం చేశారు. ఇప్పటికే ఉన్న ఇళ్లను అభివృద్ధి చేసుకునేందుకు ఆర్థిక సహాయం అందించాలని కోరారు. అలాగే 2017లో రైల్వే లైన్ విస్తరణలో భాగంగా ఇళ్లు కోల్పోయిన 221 కుటుంబాలకు అప్పట్లో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చినా ఇప్పటివరకు అమలు కాలేదని ఆదర్శ్ రెడ్డి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఇళ్లులేని బాధితులు అద్దె ఇళ్లలో నివసిస్తూ ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ఇళ్లు కేటాయించాలని కోరారు. మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి కాలనీలో ఇంటి పన్ను విధింపు అంశాన్ని కూడా అధికారుల దృష్టికి తీసుకెళ్లి, ప్రజలకు న్యాయం చేయాలని కోరారు. కాలనీ ప్రజలు వినిపించిన సమస్యలపై కలెక్టర్ ప్రవిణ్య సానుకూలంగా స్పందించి, సంబంధిత శాఖలతో చర్చించి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు, మహిళలు, యువకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# ఆడజన్మే నేరమా? నాగరిక సమాజంలో నరరూప రాక్షసులు!



- కన్నవారే కాలయములైతేడ ఆడబిడ్డ ఆక్రందన వినేది ఎవరు?
- గర్భంలో గండండ గడప దాటితే భయండ ఇదేనా ఆధునిక మానవుడి వికృత రూపం?

**హైదరాబాద్, ఏప్రిల్ 10(క్రైమ్ మిర్రర్):** సృష్టికి మూలం స్త్రీ. ఒక బిడ్డకు జన్మనిచ్చి ఈ లోకాన్ని ముందుకు నడిపించే మహాశక్తి ఆమెది. గాలిని 'ప్రాణవాయువు' అని, నేలను 'భూమాత' అని దేశాన్ని భారతమాత అని ఎంతో గౌరవంగా పిలుచుకునే మనం.. అదే గడ్డపై ఒక ఆడబిడ్డ పుట్టాలంటే గర్భం నుంచే భయపడాల్సిన పరిస్థితి రావడం మనందరికీ సిగ్గుచేటు. నిజానికి ఆడపిల్ల పుట్టడం ఒక పండుగ కావాలి, కానీ నేటికీ అది ఒక భారంగా, అపశకునంగానే మిగిలిపోతోంది. విజ్ఞానంలో ఎంతో ముందుకు వెళ్తున్నాం అనుకుంటున్నాం కానీ ఆడ పిల్లలపై చూపిస్తున్న ఈ రాక్షసత్వం మనం సాధించిన ప్రగతికే ఒక మాయని మచ్చ. మనుషులుగా మనం మారుతున్నామా లేక మృగాల్లా మారుతున్నామా? అనే ప్రశ్న ఇప్పుడు ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేస్తోంది. కన్నతండ్రే కసాయిగా మారితే? మమకారానికి మారుపేరుగా నిలవాల్సిన తండ్రి ప్రేమే మృత్యుపాశమైతే ఆ బిడ్డలకు దిక్కెవరు? ఇటీవల కరీంనగర్ జిల్లాలో కన్నతండ్రే తన కవల ఆడబిడ్డలను బావిలోకి నెట్టి చంపిన అమానుష ఘటన వింటుంటే.. అసలు మనం మనుషుల మధ్యే బతుకుతున్నామా లేక రాక్షసుల మధ్యనా? అనే భయం వేస్తోంది. లోకం తెలియని ఆ పసికందులకు తండ్రి చేతులే కొండంత అండ అని నమ్ముతాం, కానీ అవే చేతులు వారిని ప్రాణాల్లేని శవాలుగా మార్చడం సామాజిక పతనానికి పరాకాష్ట. నిత్యం ఏదో ఒక మూల ఇలాంటి ఘోరాలు జరుగుతూనే ఉన్నాయి. గర్భంలో భద్రత లేదు, భూమ్మీద రక్షణ లేదు. నాగరికత ముసుగులో మనం సాధించిన అసలైన ప్రగతి ఇదేనా?

### అంకెల వెనుక అంతులేని ఆక్రందన

ఆడపిల్లల పట్ల వివక్ష కేవలం మాటలకే పరిమితం కాలేదు. గణాంకాలు మన సమాజాన్ని వెక్కిరిస్తున్నాయి: లింగ నిష్పత్తి : జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే లెక్కల ప్రకారం, కొన్ని రాష్ట్రాల్లో ప్రతి 1000 మంది బాలురకు బాలికల సంఖ్య 900 కంటే తక్కువకు పడిపోవడం భవిష్యత్తు సామాజిక సంక్షోభానికి హెచ్చరిక. భ్రూణ హత్యలు : 'లాన్సెట్' నివేదిక ప్రకారం గత మూడు దశాబ్దాలలో భారతదేశంలో సుమారు 1.2 కోట్ల మంది ఆడపిల్లలు వెలుగు చూడకముందే గర్భంలోనే చిదిమేయబడ్డారు. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో నివేదికలు వెల్లడిస్తున్న చేదు నిజం ఏమిటంటే.. మహిళలపై జరుగుతున్న దాడుల్లో అత్యధిక శాతం వారు ప్రాణప్రదంగా నమ్మిన కుటుంబ సభ్యులు లేదా రక్తసంబంధీకుల ద్వారానే జరుగుతున్నాయి. ఏ నీడైతే రక్షణ ఇవ్వాలో, అవే నీడలు మృత్యుపాశాలుగా మారుతుండటం సభ్య సమాజానికి గొడ్డలిపెట్టు. మరోవైపు, ఆడపిల్ల పుట్టడమే ఒక శాపంగా భావించే కసాయి తల్లిదండ్రులు పెరిగిపోతున్నారు. కనిపెంచాల్సిన చేతులే ఆ పసికందులను చెత్తకుప్పల్లో పారేయడమో లేదా అంగడి వస్తువుల్లా అమ్మకానికి పెట్టడమో చేస్తున్నాయి. ఆడపిల్లను ఒక ప్రాణంగా కాక, కేవలం ఒక వస్తువుగా చూసే ఈ క్రూరత్వం మానవత్వానికే మచ్చ. రక్షణ కల్పించాల్సిన ఇంటి నుండే ప్రమాదం పొంచి ఉండటం, నైతిక విలువల పతనానికి పరాకాష్ట.



### రాక్షసత్వానికి మూలాలు ఎక్కడ?

సమాజం ఎంత ఆధునికతను సంతరించుకున్నా, మనసుల్లోని చీకటి కోణాలు మాత్రం మారడం లేదు. వంశోద్ధారకుడనే భ్రమ : "మగబిడ్డ ఉంటేనే ముక్తి" అనే అశాస్త్రీయ మూఢత్వం చదువుకున్న వారిలో కూడా ఉండటం విచారకరం. వంశాన్ని నిలబెట్టేది ప్రాణం కానీ లింగం కాదని గుర్తించలేకపోతున్నాం.

కట్న దాహం – ఆర్థిక భయం: ఆడపిల్ల చదువు, పెళ్లిని ఒక బాధ్యతగా కాకుండా 'నష్టదాయకమైన భారం'గా చూడటం పెను శాపంగా మారింది. పేదరికం సాకుతో కొందరు, కట్నకానుకల భయంతో మరికొందరు పసిప్రాణాలను బలితీసుకుంటున్నారు. సాంకేతికత దుర్వినియోగం: ప్రాణాలను నిలబెట్టాల్సిన వైద్య శాస్త్రం, లింగ నిర్ధారణ పరీక్షల రూపంలో పసికందుల పాలిట యముడిగా మారుతోంది.

### చట్టం కఠినం.. కానీ మనసులే సంకుచితం!

ప్రభుత్వం లింగ నిర్ధారణ నిరోధక చట్టం ద్వారా లింగ నిర్ధారణను కఠినంగా నిషేధించింది. నిర్భయ, దిశ వంటి ఎన్నో చట్టాలు వచ్చాయి. కానీ, చట్టం నేరస్తుడిని శిక్షించగలదు కానీ, మనిషిలోని కుళ్ళిన ఆలోచనా విధానాన్ని మార్చలేదు. ఒక తండ్రి తన బిడ్డలను బావిలోకి తోసే స్థాయికి వెళ్లాడంటే.. అది కేవలం వ్యవస్థల వైఫల్యమే కాదు, మన కుటుంబ వ్యవస్థల్లో నైతిక విలువలు ఎంతలా దిగజారాయో స్పష్టం చేస్తోంది.

### మార్పు మన నుంచే మొదలవ్వాలి!

ఆచరణే ముఖ్యం: స్త్రీ, పురుష సమానత్వాన్ని వేదికల మీద కాకుండా, మన సొంత ఇళ్లలో ఆచరించి చూపాలి. ఆడపిల్లలకు ఆత్మవిశ్వాసాన్ని నూరిపోసి, వారి కలలకు రెక్కలు తొడగాలి. సామాజిక నిలదీత: ఆడపిల్లల పట్ల వివక్ష చూపే వారిని సమాజం నిలదీయాలి. మౌనం కూడా ఒక నేరమే అని గుర్తించాలి. చదువే అసలైన ఆస్తి: ఆడపిల్లలకు ఇచ్చే అతిపెద్ద ఆస్తి కట్నం కాదు, అది వారికి ఇచ్చే 'నాణ్యమైన విద్య' మాత్రమేనని ప్రతి ఒక్కరూ గుర్తించాలి. ఆడబిడ్డ లేని చోట అభివృద్ధి ఆగిపోతుంది. కరీంనగర్ ఘటన ఈ సమాజానికి ఒక హెచ్చరిక లాంటిది, ఆడ బిడ్డల ప్రాణాలను కాపాడటం అంటే.. మరణిస్తున్న మన మానవత్వాన్ని మనం బతికించుకోవడమే. ఏ దేశంలోనైతే ఆడబిడ్డ భయం లేకుండా ఎదుగుతుందో, ఆ దేశమే అసలైన అభివృద్ధి చెందిన దేశంగా పరిగణించబడుతుంది. రేపటి లోకం ఆడపిల్లల ఆక్రందనలతో కాకుండా, వారి విజయ నాదాలతో మారుమోగాలి.

జి. అజయ్ కుమార్



## మహనీయుల స్ఫూర్తితోమనువాదానికి వ్యతిరేకంగా

- రాజ్యాంగ రక్షణకై పోరాడుదాం
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జహంగీర్



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** మహనీయులుజ్యోతిబాఫూలే,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ల స్ఫూర్తితో మనువాద భావజాలానికి వ్యతిరేకంగా భారత రాజ్యాంగ రక్షణకై పోరాడుదామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జహంగీర్ పిలుపునిచ్చారు.శుక్రవారం మండల కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో మహనీయులు జ్యోతిబాఫూలే అంబేద్కర్ లా జయంతులను పురస్కరించుకొని రాజ్యాంగం-మనువాద సవాళ్లు అనే అంశంపై సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య అధ్యక్షతన సెమినార్ నిర్వహించారు.ఈ సెమినార్ కు ముఖ్యఅతిథిగా పాల్గొన్న జహంగీర్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి నేతృత్వంలో కొనసాగుతున్న ఎన్డీఏ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ మౌలిక సూత్రాలను,విలువలను తొలగించి పురాతన తుప్పు పట్టిన మనువాద భావజాలాన్ని ప్రజలపై బలవంతంగా రుద్దేందుకు ప్రయత్నిస్తుందన్నారు అందులో భాగంగానే భారత పార్లమెంట్ ని వేదిక చేసుకుని తమకున్న సంఖ్యా బలం చేత రాజ్యాంగాన్ని సమూలంగా మార్చేందుకు అనేక కుట్రలను చేస్తుందని అన్నారు అందుకే 2023 సంవత్సరంలో ప్రారంభించిన నూతన పార్లమెంటు భవన ప్రారంభం సందర్భంగా 42 వ రాజ్యాంగ సవరణ లో లౌకిక, సామ్యవాద అనే పదాలను తొలగించి భారత రాజ్యాంగాన్ని ఇనపరిచే చర్యలను చేపట్టిందన్నారు.1970 సంవత్సరంలోనే భారత రాజ్యాంగంలో పాలించే పాలకులకు ఒక మతాన్ని ప్రోత్సహించే అవకాశం లేదని,మరో మతాన్ని ద్వేషించే అవకాశం లేదని చెప్పిన కేంద్ర పాలకులు ఒక మతాన్ని ప్రోత్సహిస్తూ మరో కొన్ని మతాలపై విద్వేషాన్ని నింపే చర్యలను చేపడుతుందని ఇది రాజ్యాంగానికి వ్యతిరేకమన్నారు, భారతదేశం సర్వసత్తాక సామ్యవాద,లౌకిక, గణతంత్ర రాజ్యమని దీన్ని మరిచి వ్యవహరించడం ఏమిటని ప్రశ్నించారు, 1848,1950 దశకాల్లోనే మత ఉన్మాదానికి వ్యతిరేకంగా పోరాడిన జ్యోతిబాఫూలే,డాక్టర్ అంబేద్కర్ ల స్ఫూర్తితో మనువాదానికి వ్యతిరేకంగా పోరాడాలన్నారు.కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలు తిరస్కరించాలని దేశంలో స్వాతంత్రానికి ముందే పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలు,2005లో అనేక పోరాటాల ద్వారా సాధించిన మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రక్షించుకునేందుకు మరిన్ని పోరాటాలు నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు.ఈ సెమినార్ లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర నాయకులు సంగిశెట్టి క్రిస్టఫర్,బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి,సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు మెరుగు వెంకటేశం,తుర్కపల్లి సురేందర్,కూర శ్రీనివాస్,కందడి సత్తిరెడ్డి,మండల కమిటీ సభ్యులు కల్లూరి రామచందర్, కర్ణకంటి యాదయ్య,కవిడే సురేష్,దుబ్బ లింగం, బూడిద మనమ్మ, ప్రజా సంఘాల మండల నాయకులు రాధారపు మల్లేశ, శీలం ఇందిర, కొండూరు సత్తయ్య,వేముల నాగరాజు,చేగురి నగేష్,దొడ్డి బిక్షపతి,గూడూరు బుచ్చిరెడ్డి,గంగాపురం వెంకటేశం,పెద్ద బోయిన భీమరాజు, తదితరులు పాల్గొన్నారు.